NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2014

# TELUGU HOME LANGUAGE: PAPER II

Time: 2½ hours | 80 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 24 pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2014 

1. వ భాగము

**పద్యములు – POEMS**

1.1 ఈ భాగంలో నాలుగు (4) పద్యములు ఉంటాయి. రెండు (2) పద్యములకు సంబంధించిన ప్రశ్నలు మీరు వ్రాయాలి.

1.1.1 మర్రి విత్తనం **– CONTEXTUAL**

## మర్రి విత్తనం

కాకి మర్రి పండు తెచ్చి
తాటి చెట్టు మీద కొచ్చి
కాళ్ళ మధ్య నొక్కిపట్టి
ఆరగింపు మొదలు పెట్టె.

అంత ఒక్క మర్రి గింజ
ఆ మట్టల మధ్య రాలె
అంత చిన్న విత్తు చూచి
ఆహాహాయని నవ్వె తాడి.

గాలిలోని ధూళికన్న
కంటిలోపి నలుసుకన్న
కర్రి ఆవగింజకన్న
మర్రి గింజ చాల చిన్న.

నా కాయలు ముంతెడేసి
నా గింజలు పట్టెడేసి
నా విత్తులు కాయలు రాలిపడ్డ
నలిగిపోవు నక్కనడ్డి.

IEB Copyright © 2014

ఇనుపగుళ్ళవంటి గట్టి
నాకాయం భయంపుట్టి
నరులు నన్ను చేరరారు
నా నీడను విదురపోరు.

ఇంత చిన్న గింజ నుంచి
ఎంత మొక్క ఎదిగివచ్చు ?
బెత్తెడేమొ, జానెడేమొ
మహా అయితె మూరెడేమొ.

తనపక్కని నిలిచియున్న
ఆకాశమునంటుచున్న
నన్ను చూచి అంత చిన్న
మొక్క ఎంత భయపడునో !

తాళ వృక్ష మీ తీరున
చాలసేపు తనివి తీర
జాలిపడియె – నవ్వుకొనియె
రకరకాల వగలుపోయె.

బొంత కాకి ఎగిరిపోయె
కొన్నినాళ్ళు గడచిపోయె
మర్రి విత్తనమ్ము మాట
మరచిపోయె తాటిచెట్టు.

వానలు పడి తాటి మీది
వట బీజము మోసులెత్తె
చిట్టిపొట్టి నూగువేళ్ళు
పట్టుకొరకు పాకులాడె.

గిరున నేడాది తిరిగె
మర్రి మొక్క మూరెడాయె
దాని వేళ్ళు తాటిచెట్టు
కంఠానికి ఉచ్చులాయె.

తాటి మాను మీద మర్రి
తాపడమైనట్లు పెరిగె
వామనమూర్తి విధమ్మున
వటము తాటినాక్రమించె.

IEB Copyright © 2014 

1.1.1.1 ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

(a) కాకి ఏం తెచ్చింది ? (1)

(b) తరువాత ఏ చెట్టుమీదకొచ్చింది ? (1)

(c) దాని కాళ్ళతో ఏం చేసింది ? (1)

(d) మట్టల మధ్యరాలె ఏం చూసింది ? (1)

(e) ఎలా గాలిలోని ఆ మర్రిగింజ పోయింది ? (1)

(f) మర్రిగింజ పెద్దదా, చిన్నదా ? (1)

(g) నా కాయలు (1)

(h) నా విత్తులు కాయలు (1)

(i) ఈ పద్యమునకు నీతి వ్రాయండి (2)

**[10]**

1.1.2 **ESSAY**

ఈ "మర్రివిత్తనం" పద్యమునకు ఒక చిన్న వ్యాసము వ్రాయండి. మీ వ్యాసములలో ఈ పద్యము నీతి, వ్రాసినవారు, పద్యం అర్థం, ఈ పద్యమును ఏ ఇంకొక్క వేర పద్యమునకు యేమి సామ్యము వుందో వ్రాయండి.

**[10]**

IEB Copyright © 2014

1.1.3 " సుమతీ " పద్యాలు – **CONTEXTUAL**

మీరు ఈ క్రింది పద్యాలు నేర్చుకొన్నారు. ఇప్పుడువాటికి
ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

9. క॥ కమలములు నీటఁబాసినఁ
గమలాప్తుని రశ్మిసోఁకి కమలినభంగిఁ
దమతమ నెలవులుదప్పినఁ
దమమిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ.

10. క॥ ఉత్తమగుణములు నీచున
కెత్తెఱఁగునఁ గలుగనేర్చు నెయ్యెడలం దా
నెత్తిచ్చి కరఁగిపోసిన
నిత్తడి బంగారమౌనె యిలలో సుమతీ.

11. క॥ మాటకుఁ బ్రాణము సత్యము
కోటకుఁ బ్రాణంబు సుభటకోటి ధరిత్రిన్
బోటికిఁ బ్రాణము మానము
చీటికిఁ బ్రాణంబువ్రాలు సిద్ధము సుమతీ.

12. క॥ చేతులకుఁ దొడవు దానము
భూతల నాథులకుఁదొడవు బొంకమి ధరలో
నీతియె తొడవెవ్వారికి
నాతికి మానంబెతొడవు నయముగ సుమతీ.

IEB Copyright © 2014 

ప్రశ్నలు

1.1.3.1 ఈ 'కమలము' ఏ శతకములో వుంది? (2)

1.1.3.2 ఈ క్రింది పదములకు అర్థములను వ్రాయండి:

(a) గమలాప్తుని (2)

(b) కరిగిపోసి (2)

(c) బ్రాణము (2)

(d) దమతము (2)

**[10]**

1.1.4 **ESSAY**

ఈ ఇచ్చిన 'సుమతీ' పద్యాలలో ఇక 'ఉత్తమ-గుణములు' పద్యము ఉంది. దీనిపై ఒక చిన్న వ్యాసము వ్రాయండి. మీ వ్యాసములలో ఈ పద్యమును వ్రాసినవారు, పద్యం అర్థము, పద్యము నీతి ఉండాలి.

**[10]**

IEB Copyright © 2014

1.1.5 ఉప్పు కప్పురంబు – **CONTEXTUAL**

ఉప్పు కప్పురంబు

గీ॥ ఉప్పుకప్పురంబు నొక్క పోలికనుండుఁ
చూడఁజూడరుచుల జాడవేఱు
పురుషులందుఁ బుణ్యపురుషులు వేఱయా
విశ్వదాభిరామ వినరవేమ.

క॥ కమలములు నీటఁబాసినఁ
గమలాప్తుని రశ్మిసోఁకి కమలినభంగిన్
దమతమ నెలవులుదప్పినఁ
దమమిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ.

క॥ పరులమనమునకు నెప్పుడు
పరుసఁదనములోఁ జేసినట్టి పాటులవిడిచియు
ప్పరికించే నడత నడిచెడు
పురుషుం డైహికసుఖంబుఁ బొరయు నృపాలా.

1.1.5.1 ప్రశ్నలు

ఈ ఇచ్చిన పదములకు ఆంగ్ల భాషలో అర్థాన్ని వ్రాయండి :

(a) పోలికనుండు (2)

(b) పురుషులందు (2)

(c) జాడవేరు (2)

(d) కర్పూరము ఉప్పురుచులు ఒకేలాగ ఉంటాయి ( అవును / కాదు ) (2)

(e) ఈ పద్యము యొక్క నీతిని తెలుగులో వ్రాయండి. (2)

**[10]**

1.1.6 **ESSAY**

ఈ ఇచ్చిన "ఉప్పుకప్పురంబు" పద్యమునకు ఒక చిన్న వ్యాసము వ్రాయండి. మీ వ్యాసములలో ఈ పద్యమును వ్రాసినవారు, పద్యం అర్థము, పద్యము నీతి ఉండాలి.

**[10]**

IEB Copyright © 2014

1.1.7 నీవే తల్లివి తండ్రివి – **CONTEXTUAL**

నీవే తల్లివి తండ్రివి

నీవే తల్లివి తండ్రివి
నీవే నా తోడు నీడ నీవే సఖుడౌ
నీవే గురుడవు దైవము
నీవే నా పతియు గతియు నిజముగ, కృష్ణా!

ధనపతి సఖుడై యుండియు
ఎనయంగా శివుడు భిక్ష మెత్తగ వలసెన్;
తనవారి కెంత కలిగిన
తన భాగ్యమె తనకుఁగాక తథ్యము సుమతీ!

నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు
తళుకు బెళుకుఱాలు తట్టెడేల?
కులము నుద్ధరించు కొడు కొక్కడే చాలు
విశ్వదాభిరామ! వినుర, వేమ!

IEB Copyright © 2014

1.1.7.1 ప్రశ్నలు

ఈ ఇచ్చిన పదములకు ఆంగ్ల భాషలో అర్థాన్ని వ్రాయండి :

(a) సఖుడా (2)

(b) నీడ (2)

(c) పతియు (2)

(d) భిక్ష (2)

(e) భాగ్యము (2)

**[10]**

1.1.8 **ESSAY**

ఈ ఇచ్చిన పద్యమునకు ఒక చిన్న వ్యాసము వ్రాయండి. మీ వ్యాసములలో ఈ పద్యం అర్థము, పద్యమును వ్రాసినవారు, పద్యము నీతి తప్పక ఉండాలి.

**[10]**

IEB Copyright © 2014

1.2 చూడని పద్యాలు – **UNSEEN POEMS**

ఈ క్రింది పద్యము చదివి దానిని ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

1.2.1 **ఋతువులు**

వసంతఋతువు వచ్చింది
వసుధకు అందం తెచ్చింది
పచ్చనిపచ్చని చిగుళ్లతో
పరవశాన్ని కలిగించింది.

గ్రీష్మఋతువు వచ్చింది
ఎండలు మెండుగ తెచ్చింది
మండే సూర్యుని జ్వాలలతో
మలమల జగతిని మాడ్చింది.

వర్షఋతువు వచ్చింది
వానలు వరదలు తెచ్చింది
ఊటల నీటిని నింపింది
ఉర్వికి ఊరట నిచ్చింది.

1.2.1.1 ఈ పదములకు ఆంగ్ల భాషలో అర్థాన్ని వ్రాయండి :

(a) వసంత (2)

(b) పచ్చని చిగుళ్లు (2)

(c) గ్రీష్మ (2)

(d) ఊటల (2)

(e) జగతి (2)

**[10]**

**30 marks**

2. వ భాగము

**COMPULSORY**

నవల – **NOVEL**

ఈ క్రింది నవలల నుండి ఏదైన నవల గురించి వ్రాయండి.

2.1 ఈ క్రింది ఇచ్చిన పేరా "ద్రౌపదీ స్వయంవరము" లోనిది. అది చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

## ద్రౌపదీ స్వయంవరము

పూర్వము పాంచాలదేశమును ద్రుపదుడు అను రాజు పాలించు చుండెను. ఆయనకు ధృష్టద్యుమ్నుడు అను కొడుకును కృష్ణ అను కూతురును పుట్టిరి. ద్రుపదుని కూతురు కనుక కృష్ణకు ద్రౌపది అను పేరు కూడ వచ్చెను. ద్రుపదుడు వారిని అల్లారుముద్దుగా పెంచి విద్యాబుద్ధులు చెప్పించెను.

కొంతకాలమునకు ద్రౌపదికి పెండ్లి ఈడు వచ్చెను. తండ్రి ఆమెకు పాండురాజు కుమారుడును, విలువిద్యయందు నిపుణుడును, ఐన అర్జునుడు అన్ని విధముల తగిన భర్త అని అనుకొనెను. కాని కౌరవుల మాయోపాయమునకు లోనయి పాండుకుమారులును వారి తల్లి కుంతియును లక్కయింట కాలి మరణించిరని ఒక దుఃఖవార్త విని ద్రుపదుడు చాల విచారించెను.

మహాబలులును ధర్మపరులును అయిన పాండవులు ఎక్కడనో క్షేమముగా ఉందురే కాని మరణించి ఉండరని ద్రుపదుని గురువు ఆయనను ఓదార్చెను. ద్రౌపదికి స్వయంవరము చాటిన ఎడల వారు తప్పక ఆ స్వయంవరమునకు వత్తురు అని ఒకఉపాయముకూడ చెప్పెను.

అంతట ద్రుపదుడు దానికి సంతసించి కూతురి స్వయంవరము చాటెను. అర్జునుడు దానికి తప్పక వచ్చుటకు ఒక ఉపాయమును పన్నెను. ఆకాశమునందు ఎత్తుగా ఒక మత్స్యయంత్రము తిరుగు చుండును. ఒక బలమైన వింటిని ఎక్కుపెట్టి బాణముతొడిగి ఆ తిరిగెడి మత్స్యయంత్రము యొక్క ప్రతిబింబమును నీటిలో చూచుచు

IEB Copyright © 2014



ఆ మత్స్యయంత్రము తెగిపడునట్లు కొట్టినవానిని ఆ కన్య తనభర్తగా వరించును. విలువిద్యయందు సాటిలేని అర్జునుడు ఒక్కడే ఆ యంత్రమును కొట్టగలడని ద్రుపదుని నమ్మకము.

స్వయంవరమునకు రాజకుమారులు అనేకులు వచ్చిరి. లక్కయిల్లు కాలినప్పుడు అందుండి తప్పించుకొని అప్పటినుండియు మారువేషములతో ఉండిన పాండవులుకూడ వచ్చి ఆ స్వయంవర సభలో ఒకమూల కూర్చుండిరి.

రాజకుమారులలో కొందరు వింటినికూడ ఎక్కుపెట్టలేక సిగ్గుపడిరి. కొందరు ఎక్కుపెట్టినను బాణమును తొడగలేకపోయిరి. అంతట నివురుగప్పిన నిప్పువలె మారువేషమున ఉన్న అర్జునుడు అన్న అగు ధర్మరాజు అనుమతిని పొంది మత్స్యయంత్రమును కొట్టుటకు ముందుకువచ్చెను.

విలువిద్యయందు పేరుమోసిన అనేక రాజకుమారులకు శక్యముకానిది పేరును ఊరును లేని ఈయనవలన కానే కాదని అక్కడ చేరినవారిలో చాలమంది అనుకొనిరి. అంతట అర్జునుడు వింటిని సమీపించి గురువులకు నమస్కరించి వింటికి ప్రదక్షిణముచేసి దానిని అవలీలగా ఎక్కుపెట్టి బాణము తొడిగి, ఎత్తున తిరిగెడి మత్స్యయంత్రముయొక్క ప్రతిబింబమును నీటిలో చూచుచు, అది తెగిపడునట్లు బాణము వేసెను.

అంతట ద్రౌపది మిక్కిలి సంతసించి అర్జునుని సమీపించి తన చేతిలోని పూలమాలతో ఆయనను అలంకరించెను. అనగా ద్రౌపది అర్జునుని తన భర్తగా వరించెను అన్న మాట. అదే స్వయంవరము.

2.1.1 ప్రశ్నలు

2.1.1.1 కృష్ణకు ద్రౌపది అనుపేరు ఎందుకు వచ్చెను? (2)

2.1.1.2 అర్జునుని తన కూతురి స్వయంవరమునకు రప్పించుటకు ద్రుపదుడు ఏమిచేసెను? (2)

2.1.1.3 అర్జునుని గురించి స్వయంవర సభలోని చాలమంది ఏమనుకొనిరి ? (2)

2.1.2 వాక్యపూరణము

2.1.2.1 ____________________ ద్రుపదుని కొడుకు (1)

2.1.2.2 పాండవులు క్షేమముగా ఉందురనిచెప్పి ద్రుపదుని గురువు ఆయనను ____________________ (1)

2.1.2.3 ద్రౌపది అర్జునుని భర్తగా ____________________ (1)

2.1.3 ఈ క్రింది మాటలను సొంతవాక్యములలో ఉపయోగింపుడు:

2.1.3.1 అల్లారుముద్దుగా (2)

2.1.3.2 విద్యాబుద్ధులు (2)

2.1.3.3 మాయోపాయము (2)

2.1.3.4 నివురుగప్పిన నిప్పువలె (2)

2.1.3.5 అనుమతినిపొంది (2)

2.1.3.6 శక్యము కాని (2)

2.1.3.7 పేరును ఊరునులేని (2)

2.1.3.8 అవలీలగా (2)

**[25]**

లేక **OR**

2.2 మీరు చదివిన ఒక మంచి ప్రముఖనవలను (తెలుగునవల) నీ సొంత వాక్యములలో 1½ పేజీలకు మించకుండా వ్రాయండి.

**[25]**

**25 marks**

IEB Copyright © 2014

## 3. వ భాగము

### నాటకము – DRAMA

3.1 ఈ " పుష్టికరమైన ఆహారము " నాటకమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :




( స్థలము : జాతీయ ఆహారసంస్థ [ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ] హైదరాబాదు. )

( మూడవతరగతి పిల్లలతో వచ్చిన ఒక బస్సు ఆహారసంస్థ ఆవరణలో ఆగును. )

తరగతి. నాయకుడు :— మనము వేళకు రాగలిగితిమి.

ఉపాధ్యాయుడు :— నిజమే. లేనిఎడల ఈ సంస్థ ఉద్యోగికి ఇబ్బందికలుగచేసి ఉందుము. అరుగో ఆయనే మనకు మ్యూజియము చూపి పుష్టికరమైన ఆహారమును గురించి చెప్పే ఉద్యోగి. పదండి. వరుసగా దిగండి.

ఉద్యోగి :— నమస్కారమండి పంతులుగారు, మీకోసమే ఎదురు చూచుచున్నాను. మీ పిల్లలు బుద్ధిమంతులే. ఎంత చక్కని వరుసలో వచ్చుచున్నారు !

ఉపా. :— నమస్కారమండి. ఇక మేము ఏమిచేయవలెనో సెలవిందు.

ఉ. :— ఇదే మ్యూజియము, ముందుగా దీనిని చూపింతును. (అందరును మ్యూజియములో ప్రవేశింతురు.)

కొందరు పిల్లలు :— ఈ పటము ఎంతబాగున్నదో ! అన్నివిధముల ఆహారపదార్థములు దీనిలో చూపబడినవి.




IEB Copyright © 2014

ఉ. :—మంచి పటమునే చూచితిరి. పుష్టికరమైన ఆహారమును గురించి తెలిసికొనుటకు ఆ పటమును శ్రద్ధగా గమనించిన చాలును.

ఉపా. :—ఇప్పుడే దీనిని గురించి చెప్పెదరా ?

ఉ. :—పిల్లలు మ్యూజియము అంతను ఒకసారి కలయచూచి వచ్చినపిమ్మట ఈ బొమ్మను గురించి వివరించుట బాగుండును.

కాం. వి. :—నిజమేనండి, ముందుగా అంతా చూచిరావలెను. పాపము, ఈ బొమ్మలలోని పిల్లలు ఎంతజబ్బుపడి ఉన్నారో! అబ్బ ఈ పెద్దవారి బొమ్మలు చూడ భయముగా ఉన్నది.

ఉపా. :—పుష్టిగల తిండి తిననందున వారికి రోగములు వచ్చినవి.

కాం. వి. :—ఈ ఎలుకలు ఎంత బాగున్నవో!

ఒక పిల్లవాడు :—ఒకటి నా వలె బక్కగా ఉన్నది. మరొకటి బలిసి ఉన్నది.

ఉ. :—వీటినికూడ మీరు అందరు బాగుగా చూడండి.

త. నా. :—ఇకముందు ఉన్నవి అన్నీ గ్రాఫులు, లెక్కలు. చూచినా మాకు తెలియవు.

ఉపా. :—ఐతే వాటిని వదలిపెట్టి ఆహారమునుగురించి సెలవివ్వమని వీరిని అడుగుదమా ?

చాలమంది పిల్లలు :— అదే మంచిదండి.

ఉ. :— ఐతే ఈ బొమ్మలోఉన్న ఇద్దరు పిల్లలను చూడండి.

కాం. వి. :— ఒకడు ఇందాకచూచిన ఎలుకవలె చిక్కిఉన్నాడు. మరొకడు ఒక మాదిరిగా ఉన్నాడు.

ఉ. :— నిజమే కాని మీరు రెండుబొమ్మలును వేరువేరు పిల్లలని అనుకొనుచున్నారు. అది నిజముకాదు; రెండును ఒకే పిల్లవానివి. మొదటిది వానికి మంచి పోషణలేనప్పుడు తీసినది; రెండవది వానికి మూడు నెలలు పుష్టికరమైన ఆహారము పెట్టిన తరువాత తీసినది.

వి. :— నిజమా అండీ;

ఉ. :— ముమ్మాటికి నిజము. ఈ ఫోటోలు నేనే తీసితిని. చూచితిరా మంచి ఆహారము ఎంత అవసరమో! ఇప్పుడు మీరు మొదటచూచిన ఆహారవస్తువుల బొమ్మ చూడండి. ఆ బొమ్మలోని వస్తువులు ఎన్ని గుంపులుగా ఉన్నవి?

పిల్లలు :— మూడు గుంపులు.

ఉ. :— ఆ యా గుంపుల ముందు వ్రాసిన మాటలు చదవండి.



" నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ " వారి సౌజన్యముతో.

త. నా. :— మొదటిగుంపు ముందు "శక్తిని ఇచ్చునవి" రెండవ గుంపు ముందు "పుష్టిని ఇచ్చునవి" మూడవగుంపు ముందు "రక్షణ ఇచ్చునవి" అని వ్రాసి ఉన్నది.

ఉ. :— మీలో మంచి అలవాట్లే ఉన్నవి. ఒక్కడే చదువుట బాగున్నది. బొమ్మలోచూచి శక్తినిఇచ్చే వస్తువుల గుంపులోని పేర్లు నీవే చెప్పుము.

త. నా. :— ధాన్యములు, దుంపకూరలు, అరటిపండ్లు, చక్కెర, బెల్లము, నెయ్యి, నూనె.

ఉ. :— పుష్టిని ఇచ్చునవి ?

త. నా. :— పాలు, గ్రుడ్లు, పప్పులు, మాంసము.

ఉ. :— రక్షణ ఇచ్చునవి ?

త. నా. :— పండ్లు, ఆకుకూరలు, ఉప్పు.

ఉ. :— ఈ మూడు గుంపులలోని వస్తువులను తగిన పాళ్ళలో తినినఎడల పుష్టికరమైన ఆహారము అగును.

మనశరీరము యంత్రమువంటిది. యంత్రము నడుపుటకు శక్తి కావలెనుకదా. రైలుఇంజను చూడండి, దానిని నడుపుశక్తి బొగ్గునిప్పుతో కాచిన నీటినుండి పుట్టును. అట్లే మనము తినెడి ఆహారములో ధాన్యములవంటి కొన్ని పదార్థములు మన శరీరమునకు తగిన శక్తిని ఇచ్చును.

కొం. వి. :— ఐతే మొదటి గుంపులోని పదార్థములే చాలునా అండి ?

ఉ. :— చాలవు. ముఖ్యముగా మీవంటి చిన్నపిల్లలు పెరిగి పెద్దవారుకావలెనుకదా. ఎముకలు, కండలు పెరుగుటకు

రెండవగుంపులోని పుష్టికర పదార్థములు చాల అవసరము. ఇక మూడవ గుంపులోని వాటిని చూడండి. అవి మనముతిన్న ఆహారము ఒంట పట్టునట్లుచేసి, మనకు రోగములు రాకుండ రక్షించును.

అందువలన మనము తినెడి ఆహారములో ఈ మూడు విధముల పదార్థములు కలసివచ్చునట్లు చూచుకొన వలెను.

ఇప్పుడు చెప్పండి. మనము ఎటువంటి ఆహారము తినవలెను ?

పిల్లలు :— శక్తిని, పుష్టిని, రక్షణను ఇచ్చు వస్తువులను కలిపి తినవలెను.

ఉ. :— మూడు మాటలలో చక్కగా చెప్పితిరి.

ఉపా. :— మాకు మంచివిషయములు చక్కగా చెప్పితిరి. మీకు మా అందరి నమస్కారములు. సెలవు.

IEB Copyright © 2014

3.1.1 ప్రశ్నలు

3.1.1.1 పిల్లలు చూచిన రెండును వేరు వేరు పిల్లల బొమ్మలు అని ఎందుకు అనుకొనిరి ? (3)

3.1.1.2 ఎదిగెడు పిల్లలకు ఎట్టి ఆహారపదార్థములు ముఖ్యము ? (3)

3.1.1.3 మనము ఎట్టి ఆహారము తినవలెను ? (3)

3.1.2 వాక్యపూరణము

3.1.2.1 పుష్టికరమైన ఆహారము తిననియెడల ______________ వచ్చును. (2)

3.1.2.2 రెండును ఒకే పిల్లవాని బొమ్మలు అనినమాట ముమ్మాటికి ____________________ (2)

3.1.2.3 ఆహారవస్తువుల బొమ్మలో మూడవ గుంపు వస్తువుల ముందు " ________________ ఇచ్చునవి " అని వ్రాసిఉన్నది. (2)

3.1.3 ఈ క్రింది మాటలను సొంతవాక్యములలో ఉపయోగింపుడు :

3.1.3.1 ఇబ్బంది (2)

3.1.3.2 కలయచూచుట (2)

3.1.3.3 పోషణ (2)

3.1.3.4 పెరిగి పెద్ద అగుట (2)

3.1.3.5 రోగము (2)

**[25]**

IEB Copyright © 2014 

**లేక OR**

## 3.2 ESSAY

“ కన్యాశుల్కం ” నాటకము గురించి 1½ నుండి 2 పేజీలకు మీ సొంత మాటలలో వ్రాయండి

**[25]**

| **25 marks** |
|---|

**Total: 80 marks**

IEB Copyright © 2014